బెల్కటూర్ సమస్యలు పరిష్కరించండి

శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు గ్రామస్తుల వినతి

సభాపతి గడ్డం ప్రసాద్‌కు వినతి పత్రం అందజేస్తున్న బెల్కటూర్ గ్రామస్తులు

తాండూరురూరల్, మార్చి 30: మీరు పుట్టిన బెల్కటూర్ గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించి, సహకారం అందించాలంటూ తాండూరు మండలం, బెల్కటూర్ గ్రామస్తులు శనివారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రధానంగా ఎస్సీకాలనీ వాసులకు శ్మశాన వాటిక సమస్య ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని కాలనీకి కేటాయించేలా చూడాలని గ్రామస్తులు విన్నవించారు. అదేవిధంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పందిస్తూ, లోకసభ ఎన్నికల అనంతరం గ్రామ సమస్యల పై దృష్టి సారిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో చంద్రప్ప, పల్లె నర్సింహులు, వెంకటేష్, ఫకిరప్ప, రాము, నర్సప్ప, రమేశ్, వెంకటప్ప, అంజిలప్ప, నాగప్ప, జగ్గప్ప, మొగులప్ప, విజయ్‌కుమార్, గ్రామస్తులు ఉన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు జాగ్రత్తలు పాటించాలి

వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

కొడంగల్, మార్చి 30: ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఉత్తమ జీవనం సాధ్యపడుతుందని డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీంద్రయాదవ్ తెలిపారు. శనివారం మధుకర సేవా సమితి ఆధ్వర్యంలో మహాదేవుడి ఆలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకొంటూ వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులను పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు వెంకట్రాములు, పురుషోత్తం, బుచ్చయ్య, కార్యకర్తలు మల్లయ్య, భీమాశంకర్, రఘుపతి, రాధేశ్యాం, వెంకట్రావు, విక్రమ్, శేఖర్, భానుప్రకాశ్, నిఖిల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి తోడ్పాటు అందిస్తాం

సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌గౌడ్

తాండూరురూరల్, మార్చి 30: రైతు సంక్షేమానికి సహకార సంఘం తోడ్పాటును అందిస్తోందని తాండూరు మండలం, ఎల్మకన్నె పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌గౌడ్ అన్నారు. శనివారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్మకన్నె సహకార సంఘం లాభాల్లో కొనసాగుతున్నదన్నారు. రైతుల సహకారంతోపాటు సంఘం ప్రతినిధులు సంపూర్ణ సహకారం ఉండడం వల్లనే సాధ్యమైందని పేర్కొన్నారు. రైతుల కోసం ఓ గోదాం నిర్మాణ పనులు చేపట్టామని, మరో గోదాం కూడా త్వరలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే, సంఘం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. సమావేశంలో సీఈవో శ్రీనివాస్, వైస్ చైర్మన్ నర్సింహారెడ్డి, డైరెక్టర్లు సురేందర్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

కొడంగల్, మార్చి 30: పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని నిర్వహించిన 5కే రన్‌కు అనుహ్య స్పందన ఏర్పడింది. శనివారం స్థానిక అంగడిబజార్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు అధికారులతో పాటు విద్యార్థులు 5కే రన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కూడలిలో అధికారులు మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు చేసే విధంగా ప్రతి ఓటరు సహకరించాలని కోరారు. ప్రతి ఓటరు తప్పకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఓటర్లతో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఐ భరత్‌రెడ్డి రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా

వ్యక్తి మృతి

తాండూరు రూరల్, మార్చి 30 : ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన కరణ్‌కోట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై విఠల్‌రెడ్డి కథనం ప్రకారం... తాండూరు మండలం, కరణ్‌కోట గ్రామానికి చెందిన ఉడుము జగ్గమ్మ వద్ద డప్పు దశరథ్ (45) పని చేసుకుంటూ జీవనం గడుపుతుండేవాడు. శనివారం అదే గ్రామానికి చెందిన దేవప్ప ఇంటికి కట్టెలు అవసరం ఉన్నాయని తెలిపాడు. గ్రామానికి చెందిన కొత్త నర్సయ్య గౌడ్‌కు చెందిన ట్రాక్టర్‌పై పొలానికి వెళ్లాడు. పొలంలో ట్రాక్టర్‌లో కట్టెల లోడ్ చేశాడు. ట్రాక్టర్ పక్కనే దశరథ్ మృతదేహం పడి ఉండడంతో మృతుడి భార్య మనోజకు భావరాజు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు. హుటాహుటినా వచ్చిన మృతుడి భార్య ఘటనా స్థలాన్ని పరిశీలించింది. మృతుడి శరీరంపై గాయాలున్నాయని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that Tammali Srinivas, Maddula Anil Kumar, Mamidi Anil Kumar and Munnavath Bharath Kumar are the owners and possessors of Agricultural land admeasuring Ac.1-12guntas in Sy.Nos., 155/అ1/1/2/1/1, 155/అ1/1/2/2, 155/అ1/1/1/1/2, and 155/అ1/1/2/1/2, situated at Kandakur Village and Mandal, Ranga Reddy District, Telangana State, and have offered to sell the aforementioned agricultural land to Mrs. Guthikonda Saritha. If any person has any right title or interest over the above property, they may contact the undersigned with all relevant documents and objections in writing within (7) days from the date of Publication. In case, if no objections are received, the offer to sell is valid and perfect in law and objections if any thereof shall not be considered.

Sd/- K. Parikshith, Advocate
Pramana Law Chambers, Flat No.306, Nirmal Towers-200, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad-82.
Cell: 9032422274

వధువు కుటుంబానికి

నిత్యావసరాలు అందజేత

కులకచర్ల, మార్చి 30 : పటేల్‌చెరువుతండా గ్రామ పంచాయతీ పరిధిలో ఆడపిల్లల వివాహానికి తమవంతుగా సరుకులు అందిస్తున్నామని మాజీ సర్పంచ్ శాంతితుల్సీరామ్ తెలిపారు. శనివారం కులకచర్ల మండల పరిధిలోని పటేల్‌చెరువుతండా గ్రామ పంచాయతీలోని పోటిగడ్డతండాలోని విస్లావత్ తుల సీబాయి, హరిచందర్ కుమార్తె నిఖిత వివాహానికి ఒక క్వింటాల్ బియ్యం, 15 కిలోల మంచినూనె అందించారు. కార్యక్రమంలో గణేశ్, సంతోశ్, తులసీరాంనాయక్, లక్ష్మీరాములునాయక్, గంగ్యానాయక్, సేవ్యానాయక్, శ్రీనునాయక్, కిషన్‌నాయక్, మానిక్ పవార్, తావుర్యానాయక్, గోపాల్, కిషోర్ పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎక్సైజ్ పోలీసుల దాడులు

గుడుంబా స్వాధీనం, పలువురిపై కేసు

పెద్దేముల్ : మండల పరిధిలోని మదనంతాపూర్ తండా శివారులో గుడుంబా తయారీలో ఉపయోగిస్తున్న నల్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

పెద్దేముల్, మార్చి 30 : గ్రామాలు, తండాల్లో గుడుంబాను అమ్మినా, అక్రమంగా రవాణా చేసినా, తయారు చేసినా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తాండూరు ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్ హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని నెల్లిగడ్డతండా, కాగ్నానది పరివాహక ప్రాంతమైన మదనంతాపూర్‌తండా, ఓమ్లానాయక్ తండా, రాంసింగ్‌తండా, పాషాపూర్‌తండా, బాయిమీదితండా, షాదీపూర్ తండా గ్రామాల్లో మెరుపుదాడులు చేశారు. ఈ సందర్భంగా తాండూరు ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్ మాట్లాడుతూ డీసీఆర్ఆర్, ఏసీఆర్ఆర్, డీపీఈవో వికారాబాద్ జిల్లా ఆదేశాల మేరకు ఏఈఎస్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఏఈఎస్ వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో గ్రామాల్లో ఆకస్మికంగా తనిఖీలు చేసి 2600 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 12 కేజీల బెల్లాన్ని స్వాధీనం చేసుకొని 10 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. 4 కేసుల్లో సుమారు 600 లీటర్ల బెల్లంపానకం, 4 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని రాంసింగ్ తండా గ్రామానికి చెందిన సుభాష్, రాథోడ్ గోపాల్‌ను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా ఏసీఆర్ఆర్ ఆర్.కిషన్ ఆదేశాల మేరకు గుడుంబా తయారు చేసేవారిపై 110 సీఆర్‌పీసీ కింద బైండోవర్ చేయడం జరిగిందని, గుడుంబా నేరాన్ని ఎక్కువసార్లు చేసే వ్యక్తులపై పీడీ యాక్టు నమోదు చేయాలని ఆదేశించారన్నారు. ఈ మధ్య కాలంలో నల్లబెల్లం గుడుంబా తయారీదారులకు సరఫరా చేస్తున్న హరికృష్ణ తండ్రి పురుషోత్తంను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మార్చి నెలలో తాండూరు నియోజకవర్గం వ్యాప్తంగా మెరుపుదాడులు నిర్వహించి 41 కేసుల్లో 19 మందిని అరెస్ట్ చేసినట్లు వివరించారు. 75 లీటర్ల గుడుంబా, 3650 లీటర్ల ఎఫ్.జె వాష్, 202 కేజీల నల్లబెలం, 50 కేజీల పటిక, 200 లీటర్ల కల్లును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. 18 మందిని 110 సీఆర్‌పీసీ కింద బైండోవర్ కూడా చేసినట్లు వివరించారు.

ఎక్సైజ్ పోలీసుల దాడులు

పరిగి : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఎక్సైజ్ పోలీసులు దాడులు జరిపారు. ఈ సందర్భంగా నాలుగు కేసులు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేశారు. పరిగి మండలంలోని ఇబ్రహీంపూర్‌తండా, మల్కాయ్‌పేట్‌తండా, సెల్మజాలతండా, సోమశాంతిచెరువుతండా, దోమ మండలంలోని జహంగీర్‌సాబ్‌తండా, చౌడాపూర్ మండలంలోని చాకల్‌పల్లితండా, నీర్‌సాబ్‌తండాల్లో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు కేసులు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేయడంతోపాటు 7 లీటర్ల నాటుసారా, 600 లీటర్ల బెల్లం పానకం పట్టుకున్నట్లు పరిగి ఎక్సైజ్ సీఐ నీర జారెడ్డి తెలిపారు. అక్రమంగా నాటుసారా తయారీ, గంజాయి, మాదక ద్రవ్యాల రవాణా చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దాడుల్లో పరిగి, మోమిన్‌పేట, వికారాబాద్, తాండూరు, కొడంగల్ ఎక్సైజ్ సీఐలు నీరజారెడ్డి, సహదేవ్, రాగవీణ, వెంకటేశ్, శ్రీనివాస్, గంగాధర్, ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

నగదును చూపిస్తున్న పోలీసులు

ముమ్మరంగా గ్రామాల్లో తనిఖీలు

రూ.9.39 లక్షలను పట్టుకున్న పోలీసులు

తాండూరు, మార్చి 30: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తాండూరు నియోజకవర్గంలో పోలీసుల తనిఖీలు ముమ్మరం చేశారు. శనివారం తాండూరు పట్టణంలోని ఇంద్రాచౌక్‌లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా తాండూరు పట్టణం మల్‌రెడ్డిపల్లికి చెందిన జెట్టూరు బస్వరాజ్ ఎలక్షన్ నిబంధనలకు విరుద్ధంగా రూ.9.39 లక్షలను తీసుకెళుతుండగా పోలీసులు పట్టుకున్నారు. వారి దగ్గర సరైన ఆధారాలు లేకపోవడంతో పోలీసులు డబ్బులు స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, సీఐ సంతోశ్‌కుమార్, ఎస్సై కాశీనాథ్ తెలిపారు. స్క్రీనింగ్ కమిటీ ముందు ప్రొడ్యూస్ చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు. రూ.50వేలకు మించి ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు తీసుకెళ్లొద్దని సూచించారు.

అవార్డు అందజేస్తున్న ఆర్టీసీ డిపో మేనేజర్ కరుణశ్రీ

ప్రగతి చక్ర అవార్డుల ప్రదానం

పరిగి, మార్చి 30 : డిపోలో ఎక్కువగా ఆక్యుపెన్సీ రేషియో తీసుకువచ్చిన కండక్టర్లు శ్రీనివాస్, మాసయ్య, లక్ష్మీ, శ్యామల, ఫయీమ్, ప్రమాదాలు లేకుండా బస్సులు నడిపించడంతోపాటు డీజిల్ పొదుపు చేసిన డ్రైవర్లు ఎం.రవి, రాములు, ఆసిఫ్, రఫీక్, సాజిద్‌లకు ప్రగతి చక్ర అవార్డులతోపాటు నగదు బహుమతులు ఒక్కొక్కరికీ రూ.600 చొప్పున శనివారం పరిగి డిపో మేనేజర్ కరుణశ్రీ అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ అన్ని రూట్లలో ఆక్యుపెన్సీ రేషియో పెంచడంతోపాటు ఎలాంటి ప్రమాదాలు లేకుండా ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్లు, కండక్టర్ల కృషి అభినందనీయమన్నారు. డిపోను మరింత ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు అందరూ సహకరించాలని డిపో మేనేజర్ కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సోమ్లు, ఎంసీ అబ్దుల్ ఖుద్దూస్, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

నేడు కరెంటు సరఫరా నిలిపివేత

పరిగి, మార్చి 30 : రాపోల్ 33 కేవీ విద్యుత్ లైన్, వాటర్ గ్రిడ్ ఫీడర్ల మరమ్మతుల వల్ల ఈనెల 31వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రాపోల్ సబ్‌స్టేషన్ పరిధిలోని రాపోల్, సయ్యద్‌పల్లి, సయ్యద్‌మల్కాపూర్, రాఘవాపూర్, పోల్కంపల్లి, ఖుదావంద్‌పూర్, తొండపల్లి, యాబాజీగూడ, నర్సయ్యగూడ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో పరిగి ఎఈ ఖాజ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

బొంరాస్‌పేట, మార్చి 30 : డీఎస్సీ, టెట్‌తో పాటు ఇతర పోటీ పరీక్షలకు పేద విద్యార్థులు సిద్ధం కావడానికి కొడంగల్‌లో ఉచిత కోచింగ్ సెంటర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య ఒక ప్రకటనలో కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్‌లో ఉచితంగా కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని చంద్రయ్య కోరారు.

ధ్యానం పై అవగాహన కల్పిస్తున్న పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి ఆంజనేయరెడ్డి

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

కులకచర్ల, మార్చి 30 : ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. కులకచర్ల పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి ఆంజనేయరెడ్డి తెలిపారు. శనివారం కులకచర్ల మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి, ముజాహిద్‌పూర్ గ్రామాల్లో విద్యార్థులు, గ్రామస్తులకు ధ్యానంపై అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యానంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ కొంత సమయాన్ని ధ్యానానికి కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు బాలకృష్ణారెడ్డి, సురేశ్‌రెడ్డి, తిరుపతయ్య, శోభిత, శైలజ, శ్రీనివాస్, వేణు, వెంకటేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఓటు ఎందుకు వేయాలి

బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

కులకచర్ల, మార్చి 30 : ప్రజలకు సేవ చేయని కాంగ్రెస్ పార్టీకి ఓటు ఎందుకు వేయాలని బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం కులకచర్ల మండల పరిధిలోని ముజాహిద్‌పూర్, ఘనాపూర్ గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ మోదీ ఆధ్వర్యంలో కేంద్రంలో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు. ప్రజల సంక్షేమాన్ని మరిచి గత ప్రభుత్వాల గురించి విమర్శిస్తూ కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏమి చేయదని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్‌రావు, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, పరిగి అసెంబ్లీ ఇన్‌చార్జి మారుతికిరణ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, బీజేపీ నాయకులు అంజిలయ్య, ఘనాపురం వెంకటయ్యగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్, చౌడాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు బందయ్య, కులకచర్ల మండల అధ్యక్షుడు సురేశ్, కులకచర్ల మాజీ సర్పంచ్ జానకీరాం, గడుసు మహిపాల్, వివిధ గ్రామాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముజాహిద్‌పూర్‌లో మాట్లాడుతున్న చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్యేకు ఘన సన్మానం

మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్లను సన్మానిస్తున్న వీవీ సంఘ్ సభ్యులు

కొడంగల్, మార్చి 30: మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడాన్ని పురస్కరించుకొని వీరశైవ విద్యావర్ధక సంఘ్, బసవేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హైదరాబాద్ వారు శనివారం వీవీ సంఘ్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే అధ్యక్షతన వీవీ సంఘ్ ఎంతో అభివృద్ధిని సాధించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి సముచిత స్థానాన్ని అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో వీవీ సంఘ్ సీనియర్ సభ్యులు విజయ్‌కుమార్, సుధాకర్, కరుణాకర్, నాగరాజు, గౌరీ శంకర్, సుభాష్, డా.మధు, ప్రభాకర్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో మన్నెగూడ విద్యార్థుల ప్రతిభ

పూడూరు, మార్చి 30 : క్విజ్ పోటీల ద్వారా విద్యార్థుల జ్ఞాపక శక్తి పెంపొందుతుందని హెచ్ఎం సుజాత తెలిపారు. శనివారం ఎఫ్ఎల్ఎస్ పురస్కారాల పండుగ 2024 సంవత్సరం క్విజ్ పోటీలను వికారాబాద్ జిల్లా స్థాయిలో శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలో పూడూరు మండలం మన్నెగూడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొని సత్తా చాటి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని సాధించారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులు అక్షయ, సచేతన్, స్వాతి, సౌమిత్రలను పాఠశాల ఉపాధ్యాయులు సుజాత, ప్రసన్న, మధుకర్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. వీరితో పాటు ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ Experienced Supervisors Needed.
1 year of Waterproofing Experience Required. Contact: Jaya Bharathi Constructions at 8790508663.
NT-10287-All

CHANGE OF NAME

★ I, BEJGAM RAMESH (Old Name), R/o. 1-41/B, Vijaya Nagar Cly., Farooq Nagar Mdl., Shad Nagar, R.R. Dt., TS-509 216 hereafter My Name is known as BEJGAM RAMESH BABU (New Name), S/o. Bejgam Raghavulu.
NT-328951

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

కొడంగల్ : జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్ష రాసిన విద్యార్థులు

బొంరాస్‌పేట, మార్చి 30 : పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. మాస్ కాపీయింగ్‌ను నిరోధించడానికి విద్యాశాఖ ప్రతి పరీక్షా కేంద్రంలో ఈసారి సిట్టింగ్ స్క్వాడ్‌ను నియమించింది. బొంరాస్‌పేట ఉన్నత పాఠశాలలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా మండలంలోని బొంరాస్‌పేట, చౌదర్‌పల్లి, బొట్లవానితండా బాలికల ఆశ్రమ పాఠశాల, రేగడిమైలారం, బురాన్‌పూర్ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు, దుద్యాల మండలంలోని దుద్యాల, హకీంపేట, చెట్టుపల్లితండా కేజీబీవీ పాఠశాలల నుంచి మొత్తం 517 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా ఒక విద్యార్థి గైర్హాజరయ్యారు.

కులకచర్ల : మండల పరిధిలోని కులకచర్ల బాలికల, బాలుర, పుట్టపహాడ్ ఉన్నత పాఠశాల, ముజాహిద్‌పూర్ ఉన్నత పాఠశాల, చౌడాపూర్, మరికల్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ఎంఈవో పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా నిర్వహించారు.

కొడంగల్ : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏ, బీ సెంటర్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షా సెంటర్‌ను ఏర్పాటు చేశారు. పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. అన్నింటా పరీక్షలు ఉత్తమంగా రాయడం జరిగిందని విద్యార్థులు తెలిపారు.

పూడూరు : మండల పరిధిలోని చన్గోముల్ సెంటర్‌లో 190 మంది, పూడూరు 240, మన్నెగూడ 211 మంది విద్యార్థులు పరీక్ష రాయనుండగా, చన్గోముల్ సెంటర్‌లో ఇద్దరు విద్యార్థులు మొదటి నుంచి పరీక్షలకు గైర్హాజరు అయ్యారు.

మర్పల్లి : మండలంలోని పట్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మర్పల్లిలో రెండు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు ఎంఈవో విద్యాసాగర్ తెలిపారు.

మర్పల్లిలో పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సేల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ } 80966 77668
చబ్బేహంపట్నం/మహేశ్వరం : 80966 77962